# ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- హాజరైన ఎమ్మెల్యే, చైర్ పర్సన్ రెహానా



**సత్తుపల్లి ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి):** పట్టణం లోని ద్వారకాపురి 7వ రోడ్ నెంబర్ లో గల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అదేవిధంగా ఇటీవల నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన రెహానా కమల్ ను ఆలయ కమిటీ సభ్యులు సాధనంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి వారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 24 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 5




# ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా మెరుగైన పని తీరు

- పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ లో పరిపాలనలో ఏఐ సాంకేతికత క్లాడ్ ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, ఎక్సెల్ లో ఏ విధంగా ఉపయోగించవచ్చు అనే అంశంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం వల్ల మన పని మరింత మెరుగ్గా, వేగంగా పూర్తి చేసే అవకాశం ఏర్పడిందని, దీనిని ప్రతి ఒక్క అధికారి వినియోగించుకోవాలని అన్నారు.క్లాడ్ తో నివేదికలు వేగంగా తయారు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.క్లాడ్ అనే ఏఐ ద్వారా ఎక్సెల్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ మెరుగ్గా తయారు చేసుకోవచ్చని తెలిపారు. మనకు ఎటువంటి ప్రెజెంటేషన్ కావాలో చెబితే క్లాడ్ వేగంగా తయారు చేస్తుందని, ఎక్సెల్ లో అవసరమైన ఫార్ములా వినియోగిస్తూ మంచి విశ్లేషణ మన ముందు ఉంచుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు సంబంధించి గత 5 సంవత్సరాల వివరాలు అప్ లోడ్ చేస్తే అధికంగా పెండింగ్ ఉన్న రైస్ మిల్లర్ల జాబితా క్షణాల్లో అందిస్తూ మనం ఎక్కడ ఫోకస్ పెట్టాలో త్వరగా చెబుతుందని అన్నారు. 2 నుంచి 3 గంటల పాటు సమయం తీసుకునే పనులు క్లాడ్ వినియోగం ద్వారా నిమిషాల వ్యవధిలో పూర్తి అవుతుందని అన్నారు.ప్రతి శాఖకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతి, సిబ్బంది పని తీరు పర్యవేక్షణలో కూడా క్లాడ్ ను వినియోగించాలని అన్నారు. క్లాడ్ చేసే పని మనం ఎల్లప్పుడూ సూపర్ వైజ్

మిగతా 2 లో...



# తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి బట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** వికారాబాద్‌లో ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని సామాజిక, ఆర్థిక రుగ్మతలకు పరిష్కారం కోసం రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజల్లో నిరంతరం పనిచేస్తూ అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం సాధనలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్న ఆయన, అంటరానితనం నిర్మూలన నుంచి భూ సంస్కరణలు, ఎస్సీ–ఎస్టీ హక్కుల పరిరక్షణ వరకు అనేక విప్లవాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించడంతో పాటు సామాజిక న్యాయం కోసం పోరాడిన

మిగతా 2 లో...

# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పోలీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్ ) నేర పరిశోధన, భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.హైదరాబాదులోని ఐఐటీఏ మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది ఖమ్మం పోలీస్ కమిషరెట్ కు కేటాయించబడిన పింకీ, రోక్సీ అనే రెండు పోలీస్ జగిలాలతో డాగ్ హ్యాండ్లర్ హ్యాండ్లర్ బి.రవి, టి.అచ్యుత్,కె.గౌతమ్ కుమార్ సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో పోలీస్ జగిలాలను వినియోగిస్తున్నారని తెలిపారు. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను సరైన వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.బెల్జియం బ్రెడ్ చెందిన నార్కోటిక్ పసిగట్టే డాగ్ పింకీ, లాబ్రడార్ రిట్రీవర్ బ్రెడ్ చెందిన పేలుడు పదార్థాలను గుర్తుంచే డాగ్ రోక్సీ అన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షల నిర్వహణ
- 98 పరీక్షా కేంద్రాలలో 16975 మంది విద్యార్థులు హాజరు
- పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పదవ తరగతి

మిగతా 2 లో...

## ఏఐ సాంకేతికత క్లాడ్ వినియోగం ద్వారా మెరుగైన పని తీరు

(మొదటి పేజీ తరువాయి...)

చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి చేయవచ్చని అన్నారు.ఏఐ టూల్స్ వాడుతూ మన కార్యాలయ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఏఐ టూల్స్ ఉపయోగం ద్వారా తక్కువ సమయంలో మరింత మెరుగ్గా పని చేయవచ్చని, దీనిపై జిల్లా అధికారులు అవగాహన పెంచుకొని సిబ్బందికి నేర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా మన అవసరాలకు తగ్గట్టుగా యాప్ లను కూడా తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఏఐ సాంకేతికత క్లాడ్ ను ప్రతి కార్యాలయంలో వినియోగించాలని, వచ్చే వారం ఏ విధంగా క్లాడ్ ను తమ శాఖలో వాడవచ్చు అనే అంశంపై కనీసం ఇద్దరు జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అందించాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులకు త్వరితగతిన చేర్చడంలో, శాఖాపరంగా పథకాల అమలు సమర్ధవంతంగా జరిగేలా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ఏఐ సాంకేతికత క్లాడ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క



(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించిన ఆయన, రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ నాయకులు విశ్వనాథన్,వంశీ చందర్ రెడ్డి, సావంత్, సచిన్ రావు తో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తదితర జిల్లా, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో మన జిల్లాకు చెందిన 16975 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతున్నట్లు, వీరి కోసం 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు కల్పించాలని అదనపు కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లయింగ్ స్క్వాడ్ లో డిప్యూటీ తహసిల్దార్, ఎస్ఐ సభ్యులుగా ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు సిబ్బంది వివరాలు అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా సమయంలో ప్రతి పరీక్షా కేంద్రం చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో పెట్టాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సులు నడపాలని అదనపు కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.ప్రశ్న పత్రాలను సమీప పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచి పరీక్ష రోజు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు సకాలంలో సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ వై.లక్ష్మీప్రసాద్, విద్యాశాఖ ఏడి చావా శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి భరణిపాడు నుంచి పర్వతాపురం ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా ఉందని,భరణిపాడు కాలువ మీద ఉన్న వంతెన శిథిలావస్థలో ఉందని,వీటికి అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ ఆర్ అండ్ బీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం ఖానాపురం హవేలికి చెందిన ఎన్. నటరాజ్ తాను దివ్యాంగుడినని తనకు సొంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహపురం గ్రామస్తులు తమ గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజల ఇబ్బందుల దృష్ట్యా జియో టవర్ నిర్మించుటకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన ఎస్సీ కాలనీ వాసులు నిరుపయోగంగా ఉన్న ఎన్.ఎస్.పి. కెనాల్ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పాలు అమృతమే కొందరు పెద్దలకి విషంగా ఎందుకు మారుతుంది?



చిన్నప్పుడు పాలు తాగినప్పుడు సులభంగా జీర్ణమవుతాయి. అదే వయసు పైబడిన తర్వాత పాలు మీ కడుపును ఇబ్బంది పెడతాయి. ఎందుకు ఇలా జరుగుతుంది. నిజంగా పాలు తాగడంతో మీ శరీరం ఇబ్బంది పడుతుందా లేదా అది కేవలం ఒక అపోహేనా? శాస్త్రవేత్తలు దీనికి DNA, నిర్దిష్ట ఎంజైమ్, లాక్టేజ్, వయస్సుతోపాటు మారుతుందని చెబుతున్నారు. ఇది ఎందుకు? ఎలా జరుగుతుందో తెలుసుకుందాం. పెద్దవారికి కడుపు ఉబ్బరం వంటి కడుపు సమస్యలు వచ్చినప్పుడు, వైద్యులు తరచుగా పాలు లేదా టీ తాగకూడదని సలహా ఇస్తారని మీరు తరచుగా గమనించి ఉండవచ్చు. ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ప్రపంచ వయోజన జనాభాలో దాదాపు 75% మంది పాలు తాగిన తర్వాత ఇబ్బంది పడుతున్నట్టు తేలింది. వారంతా బాల్యంలో సులభంగా పాలు తాగిన వారు కూడా ఉన్నారు. బాల్యంలో లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు ఏర్పడుతుందనేది ఎప్పుడైనా ఆలోచించారా? దీనికి సమాధానం లాక్టోస్ . నిజానికి, బాల్యంలో దాదాపు ప్రతి ఒక్కరూ పాలు తాగి జీర్ణించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. ఎందుకంటే శరీరం లాక్టేజ్ అనే ప్రత్యేక ఎంజైమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఎంజైమ్ పాలలోని లాక్టోస్ చక్కెరను విచ్ఛిన్నం చేసి, దానిని ఉపయోగపడే శక్తిగా మారుస్తుంది. అందుకే పిల్లలు పాలు తాగడం ద్వారా సులభంగా పోషకాహారం పొందవచ్చు. కానీ కాలక్రమేణా, చాలా మంది ఈ సామర్థ్యాన్ని కోల్పోతారు. కొంతమంది 3 సంవత్సరాల వయస్సులోనే, కొందరు 20 సంవత్సరాల వయస్సులోనే, మరికొందరు ఎక్కువ కాలం పాలు తాగలేరు, మరికొందరు ఈ సామర్థ్యాన్ని ఎప్పటికీ కోల్పోరు. బాల్యంలో ఈ లాక్టేజ్ జన్యువు చురుగ్గా ఉన్న వారు పిల్లలుగా ఉన్నప్పుడు పాలు తాగవచ్చు, కానీ వయసు పెరిగే కొద్దీ ఈ సామర్థ్యం క్రమంగా తగ్గుతుంది. పెద్దయ్యాక కూడా పాలు తాగగలిగే వారికి నిర్దిష్ట DNA మ్యుటేషన్ ఉంటుంది. శాస్త్రవేత్తలు దీనిని లాక్టేజ్ పెర్సిస్టెన్స్ అని పిలుస్తారు. అంటే వారి శరీరాలు లాక్టేజ్‌ను ఉత్పత్తి చేస్తూనే ఉంటాయి, దీనివల్ల లాక్టోస్ జీర్ణం కావడం సులభం అవుతుంది. ఇది సహజ పరిణామ ప్రక్రియ అని శాస్త్రవేత్తలు అంటున్నారు. పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకునేవారిలో ఈ జన్యువు మ్యూటేషన్ అవుతూ ఉంటుంది. అయితే పాలు తాగే అలవాటు లేనివారిలో, చాలా మంది పెద్దయ్యాక పాలను జీర్ణం చేసుకోలేకపోతుంటారు. అందుకే కొందరు పాలు తాగిన తర్వాత ఇబ్బంది పడుతుంటారు.

## ఇనుము, పొటాషియం, అయోడిన్ లోపిస్తే శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే! అప్పుడు తినాల్సిన ఫుడ్ ఏంటీ?

శరీరంలో విటమిన్లు చాలా తక్కువగా ఉంటాయని చాలా మందికి తెలుసు, కానీ కొన్నిసార్లు అవసరమైన మినరల్స్ కూడా లోపిస్తుంటాయి. ఇది పెద్ద సమస్యగా మారవచ్చు. శరీరం సరిగ్గా పనిచేయడానికి చిన్ని మోతాదు నుంచి భారీ మోతాదు వరకు ఖనిజాలు చాలా అవసరం. చాలా సందర్భాల్లో ఒక సాధారణ రక్త పరీక్షలో లోపం గురించి తెలుస్తుంది. అన్ని సార్లు మనం రక్త పరీక్ష చేయించుకోలేం. ఈ మినరల్స్ లోపాలు కొన్ని సంకేతాల ద్వారా గుర్తు పట్టేయొచ్చు. ఎలాంటి పరీక్షలు లేకుండానే బాడీలో ఏ లోపం ఉందో తెలిసిపోతుంది. దీంతో దానికి తగ్గ ఆహారం తీసుకుంటే లోపాలను అధిగమించవచ్చు. స్టార్స్ ఇన్ సైడర్ లోని ఒక నివేదిక ప్రకారం, ఈ లోపాలను గుర్తించడంలో మనకు సహాయపడే కొన్ని లక్షణాలు ఇప్పుడు చూద్దాం.

**క్రోమియం:** క్రోమియం లోపం వల్ల శరీరం షుగర్ ను కంట్రోల్ చేసే సామర్థ్యంపై గతి తప్పుతుంది. బరువు తగ్గడానికి దారితీస్తుంది. పుట్టగొడుగులు, ఆకుకూరలు, సోయాబీన్స్, సన్ ఫ్లవర్ సీడ్స్, శనగలు, జీడిపప్పు, బెల్లం వంటి ఆహారం తీసుకుంటే క్రోమియం పెంచుకోవచ్చు.

**మాంగనీస్:** మాంగనీస్ లోపం చాలా అరుదుగా కనిపిస్తుంది. కానీ ఇది ఎముకల పెరుగుదల బలహీనపడటానికి, సంతానోత్పత్తి తగ్గడానికి, గ్లూకోజ్ టాలరెన్స్ బలహీనపడటానికి దారితీస్తుంది. కూరగాయలు, బెర్రీలు, ఓట్స్, బ్రౌన్ రైస్, పైనాపిల్, చిక్ పీస్ లను మీ ఆహారంలో చేరిస్తే సరిపోతుంది.

**ఫ్లోరైడ్:** ఫ్లోరైడ్ లోపం దంతాలను బలహీనపరుస్తుంది. కావిటీస్ ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుంది.

**సోడియం క్లోరైడ్:** సోడియం క్లోరైడ్ లేదా ఉప్పు లోపం తరచుగా వినిపిస్తుంటుంది. మీరు తీసుకునే ఆహారం బట్టి ఇది లోపిస్తుంది. శరీరంలోని ఫ్లూయిడ్స్ బ్యాలెన్డ్ గా లేకపోవడం వల్ల వస్తుంది. అందువల్ల, నీరు, ఉప్పు బ్యాలెన్స్ గా తీసుకోవాలి.

**పొటాషియం:** పొటాషియం లోపం సాధారణంగా వాంతులు, విరేచనాలు లేదా అధిక మూత్రవిసర్జన వల్ల వస్తుంది. చిలగడదుంపలు, టమోటాలు, క్యారెట్లు, పాలకూర, అరటిపండ్లు, ఖర్జూరం, ఎండు ద్రాక్ష చేపలు వంటి ఆహారాలు తీసుకుంటే ఈ లోపాన్ని అధిగమించవచ్చు.

**అయోడిన్:** అయోడిన్ లోపం పెరుగుదల , మెదడు పనితీరును ప్రభావితం చేస్తుంది. గొంతు ముందు భాగంలో వాపు రావడం ఒక సాధారణ లక్షణం. దీనిని నివారించడానికి, అయోడైజ్డ్ ఉప్పు, సీవీడ్, గుడ్లు, ఆకుపచ్చ కూరగాయలు తినడం ముఖ్యం.

**మెగ్నీషియం:** మెగ్నీషియం అనేక ఆహారాల్లో లభిస్తుంది, కానీ లోపం చాలా మందిలో కనిపిస్తుంది. పప్పుధాన్యాలు, గింజలు, తృణధాన్యాలు, పండ్లు, అవకాడో వంటి తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది.

**జింక్:** జింక్ లోపం రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. మాంసం, బీన్స్, గింజల్లో జింక్ ఎక్కువగా లభిస్తుంది.

**ఐరన్:** ఎర్రరక్త కణాల్లో ఐరన్ లోపిస్తే చాలా సమస్యలు వస్తాయి. లోపం రక్తహీనతకు దారితీస్తుంది. బాదం, ఎండిన పండ్లు, బీన్స్, పాలకూర, బ్రోకలీ, గుమ్మడి కాయ గింజలు, మాంసం వంటి ఆహారాల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**సెలీనియం:** సెలీనియం లోపం చాలా అరుదు, కానీ అది అలసట, కండరాల బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడానికి కారణమవుతుంది. బ్రెజిల్ గింజలు, పుట్టగొడుగులు, తృణధాన్యాలు, సాల్మన్, గుడ్లు మంచి వనరులు .

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**కారేపల్లి,ఫిబ్రవరి 24, ప్రజా జ్యోతి:** పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)ప్రోగ్రెసివ్ రికగ్నైడ్ పెన్షనర్స్ అసోసియేషన్ PRPA ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండల హెడ్ క్వార్టర్ లో నివాసముంటున్న పెన్షనర్స్ కు సోమవారం పిఆర్పిఎ. సభ్యత్వాన్ని ఇవ్వనైనది. అనంతరం జరిగిన పి ఆర్ పి ఎ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ ,గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. పెన్షనర్స్ కు వెంటనే హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని,పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏమ్ . సీతారామయ్య, వి. మోహన్ దాస్, పి .మాధవరావు, దామోదర్ రెడ్డి , ఎండి బాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే .భద్రయ్య , జి వి రంగా రావు, బి .రమాదేవి, బి వెంకటరెడ్డి , ఏ. బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని భీమవరం అంగన్వాడీలో సోమవారం ఉపాధ్యాయురాలు మాధవి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం మరియు ఆరోగ్యలక్ష్మి సమావేశం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంగన్వాడి సూపర్వైజర్ తెల్ల మేకల సరిత మాట్లాడుతూ భీమవరం క్లస్టర్ పరిధిలో భీమవరం విద్యానగర్ గుంటుపల్లి గోపవరం అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసము మరియు ఆరోగ్యలక్ష్మి సమావేశం నిర్వహించామని ప్రతి అంగన్వాడీలో పిల్లలకు మంచి పోషకాహారంతోపాటు విద్యా బోధన చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం సర్పంచ్ వంగల నాగేశ్వరరావు ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు మాధవి అంగన్వాడి టీచర్స్ నాగలక్ష్మి తిరుపతమ్మ రాజేశ్వరి వెంకమ్మ జ్యోతి ఆయా గ్రామాల జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## తోటకూరి శేషగిరి రావు ను పరామర్శించిన మట్టా దయానంద్



**కల్లూరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:**కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయుకులు తోటకూరి శేషిగిరిరావు ఇటీవల అనారోగ్య గురికాగా తోటకూరి శేషగిరిరావు స్వగృహంలో కలిసి పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్,కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, దేవబోయిన సత్యనారాయణ రావు మర్సకట్ల బాల శౌరి దేవరపల్లి మంగపతి, మచ్చ వెంకటేశ్వరరావు,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ కాంగ్రెస్ నాయుకులు పాల్గొన్నారు.

## ప్రిన్స్ వాటర్ ప్యూరిఫైయర్

- **సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ కోనాదని కుమార్, కాంగ్రెస్ పార్టీ మధిర టౌన్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు**



**మధిర ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని విజయవాడ రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గరలో "ప్రిన్స్ వాటర్ ప్యూరిఫైయర్ సేల్స్ అండ్ సర్వీసింగ్" సెంటర్ ను నూతనంగా సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా ,మధిరఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ప్యూరిఫైయర్ కోసం ఖమ్మం విజయవాడ వెళ్లే అవసరం లేకుండా మధిర, మధిర పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో వాటర్ ప్యూరిఫైయర్ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు నూతనంగా షాపును ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మెరుగైన సేవలను ప్రోపరేటర్ చిరంజీవి అందిస్తారని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలియజేస్తూ ప్రోపరేటర్ చిరంజీవి శాలవలతో ఘనంగా సన్మానించారు. కలెక్టర్ ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి నాని, 12 వ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి బాబు, మధిర ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీను మరియు సభ్యులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలపై సింగరేణి చైర్మన్,ఎండికి వినతిపత్రం



**సత్తుపల్లి ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి ):** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి జిఎం చింతల శ్రీనివాస్ ద్వారా దీర్ఘకాలిక సమస్యలైన పి ఆర్ పి మరియు పే అబ్రిడేషన్ మీద మెమోరాండం సోమవారం అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ జేవిఆర్ఓసి ఎన్విఆర్ ప్రహ్లాద్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కిష్టారం, సునీల్ వర్మ ప్రాజెక్టు ఇంజనీర్ జే వి ఆర్ ఓసీ, డి శ్రీనివాసరావు ప్రాజెక్టు ఇంజనీర్ కిష్టారం ఓసి, జివి రావు జేవిఆర్ ఓసి మేనేజర్, బి. రాజేశ్వరరావు మరియు కళ్యాణ్ రామ్ కిష్టారం ఓసీ మేనేజర్, రామకృష్ణ సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు ట్రెజరర్ శ్రీనివాస్ మరియు ఇతర ఆఫీసర్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా : సిఐటియు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:**తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా పిలుపులో భాగంగా సోమవారం రోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ పంచాయతీ వర్కర్స్ కు గత రెండు నెలలుగా జీతాలు పెం డింగ్లో ఉన్నాయి వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్. మల్టీపర్పస్ వ్యవస్థ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంచాయ తీ వర్కర్స్ డైరెక్టర్ గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, భీమా సౌకర్యం పది లక్షలు ఇవ్వాలని చనిపోయిన వారి కార్మికుల కుటుంబాల నుం చి ఒకరికి ఉ ద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ డిపిఒ రాంబాబు కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వ ర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాం బాబు ,పుల్లయ్య, రమేష్, నారాయణ, జగ్గయ్య, శ్రీవారి, శ్రీనివాసరావు, ధర్మేందర్, రాములు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు. పాల్గొన్నారు.

## గణితి నారాయణను పరామర్శించిన రాశెట్టి నరసింహారావు



**కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన దేవాలయ శాఖ ఉద్యోగి గణిత నారాయణ ఏకైక కుమారుడు సాయి చంద్ర (24) ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న రాసేట్టి నరసింహారావు వన్ ఆఫ్ ఆఫ్ ద డైరెక్టర్ ఇన్ కెపిసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ,హైదరాబాద్ సోమవారం గణిత నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి చంద్ర ఫోటో వద్ద పూలు వేసి ప్రగాఢ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మనోధైర్యం గా ఉండాలని సాయి చంద్ర ఆత్మ శాంతించాలని ఆయన అన్నారు.

## అగ్ర కుల అహంకార కులస్తులను వెంటనే అరెస్టు చేయాలి



**కారేపల్లి, ఫిబ్రవరి 23,ప్రజా జ్యోతి:** నిరుపేద కుటుంబం దాడి చేసిన అగ్ర కులస్తులను వెంటనే అరెస్టు చేయాలని సోమవారంసింగరేణి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొ న్న రజక సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు జూ పల్లి క్రిష్ణ డిమాండ్ చేశారు. ఆయన సందర్భంగా మాట్లా డుతూ నాగర్ కర్నూలు జిల్లాలో చాకలి(బిసి )కులాని చెందిన నిరుపేద కుటుంబం పై దాడి చేసి రెండు నెలల చిన్నారి మరణానికి కారకులైనారు. అగ్ర కులస్తులు అహంకారంతో బీసీలమీద దాడి చేస్తున్నారు. బీసీలు అంటే ఎందుకు చిన్న చూపు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకి పెద్దపిట వేస్తున్నాం అని చెప్పుకుంటూ ఇలాంటి దాడులు జరుగుతుంటే ఎందుకు ఈ మౌనం. తక్షణమే వారిని అరెస్టు చేయాలి రజక బిడ్డకి న్యాయం చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చెప్పడతాం అని అన్నారు.

# ప్రస్తుత పంట మేమే తీసుకుంటాం

- అధికారులు అవకాశం ఇవ్వాలి
- చీమలపాడు భూనిర్వాసితులు





**కారేపల్లి, ఫిబ్రవరి 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేలకాల పల్లి, బాసుముల్లాయగూడెం రెవిన్యూ పరిధిలో సుమారు 167 ఎకరాల సాగుభూమి సీతారామ ప్రాజెక్ట్ పంట కాలవ కింద రైతుల సేద్యపు భూములను రైతుల నుంచి ప్రభుత్వం సేకరించింది. ఇందుకు ప్రభుత్వం రైతులకు ఎకరానికి 18 లక్షల చిల్లర రైతులకు ఇచ్చింది. అట్టి భూమిలో రైతులు కొందరు 10 సంవత్సరాలు, 6 సంవత్సరాలు, మూడు సంవత్సరాల నుంచి సుబాబు పంటలు వేసి పెట్టుబడులు పెట్టి చేతికి వచ్చే టైం లో ప్రభుత్వము భూమిని స్వాధీనం చేసుకోవడం వల్ల మేము పంట నష్టపోతున్నాము మాకు ఉన్న బ్రతుకు దేరువు అయిన భూమిని మీకు ఇచ్చాము, ప్రస్తుతానికి ఆ పంటని మేమే తీసుకుంటాము. ఆశుబాబులు మాకు ఇవ్వండి అని అధికారులను వేడుకున్నారు. సోమవారం ఎస్డిసి భూ సేకరణ అధికారి రాజేశ్వరి, సీతారామ ప్రాజెక్టు అధికారులు, ఫారెస్ట్ అధికారులు ఎమ్మార్వో ఏ. రమేష్ చీమలపాడు వచ్చిన సందర్భంగా రైతులు అధికారులు చర్చించుకున్నారు. ఈ చర్చలో అధికారులు మీకు నష్టపరిహారం కింద డబ్బులు చెల్లించాము, ఈ భూముల జోలికి మీరు రావద్దు అందులో ఉన్నటువంటి పంటకు మీకు ఎలాంటి సంబంధం లేదు, అది ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది అని వారు హెచ్చరించారు. కానీ రైతులు ఆరుగాళం కష్టపడి, అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, పని చేసి పండించిన పంట ఇప్పుడు మాకు ఇవ్వకపోతే మేము పస్తులు ఉండాల్సి వస్తుంది, కాబట్టి ఆ పంట మేమే తీసుకుంటామని అధికారులతో అన్నారు. అధికారులు పై అధికారులతో మాట్లాడి ఏ విషయమైనా తెలుపుతామని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ విషయంపై గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ తో మాట్లాడి ప్రస్తుతం ఉన్న పంట రైతులకు చెందాలని తెలిపారు. ఈరోజు అధికారులు వచ్చి పంటజోడికి రావద్దని మాతో అంటున్నారు. ఈ విషయమై త్వరలో మరల మంత్రిని, కలెక్టర్ ను రైతుల మందరం సమైక్యంగా కలిసి మా గోడును విన్నవించుకుం టాం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాటి రాంబాబు, పాటి రమే ష్, పాటి రామయ్య, బచ్చలి వెంకటేశ్వర్లు, శేరి మల్లయ్య,పాటి అబ్బయ్య, గుజ్జర్లపూడి సైదులు, గుజ్జర్లపూడి చిన్న సైదులు, ఉంగరాల సుధాకర్, షేర్ వెంకటేశ్వర్లు తదితర రైతులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలి

- చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శానిటేషన్ పరిపూర్ణంగా జరగాలని చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం పురపాలక శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరన్నతో ఆమె ఉప చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి చర్చించారు. పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. డ్రైనేజీలు పుడికలు తీయించి మురుగునీరు, ఎప్పటికప్పుడు సాఫీగా పారే విధంగా చూడాలన్నారు. రోడ్ల సైడ్ పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, రోడ్లు క్లీన్ గా ఉంచాలన్నారు. పురపాలక ప్రజలకు మంచి పాలనందించడానికి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తనకు సహకారం అందించాలని కోరారు. 20 వార్డులలో ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని నిధులు కొరత ఉందని అభివృద్ధి పనులు ఆపవద్దని అన్నారు. అత్యవసరంగా ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అవసరమైతే తాను సొంతంగా ఖర్చు చేస్తానని అధికారులకు చెప్పారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** గ్రామాభివృద్ధి కి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని బైరవునిపల్లి సర్పంచ్ గుండపనేని లక్ష్మణావు కోరారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడారు...పంచాయతీ ని ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల ను ప్రతీ ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో తోడ్పాడు ను అందించేందుకు ప్రతీ ఒక్కరూ పన్నులు చెల్లించాలని కోరారు. ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఆలేటి మహేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరరావు, పోలంపల్లి పిచ్చయ్య. మరికంటి రమేష్, గండు సైదులు, యం.రత్నం, 'అంగన్వాడీ టీచర్లు, ఏఎన్యం లు, ఆశా కార్యకర్తలు తదితరులు ' పాల్గొన్నారు.

## నాగర్ కర్నూలు ఘటనపై విచారణ చేయాలి

- తాళ్లూరి రామారావు(రజక సేవా సంఘం జిల్లా నేత)
- పెత్తందారుల దాస్టికానికి అడ్డు కట్ట వేయాలి"

**వేంసూరు ఫిబ్రవరి23(ప్రజాజ్యోతి):** నాగర్ కర్నూలు జిల్లాలో ఇటీవల దేవాలయంలో దర్శనానికి వెళ్లిన రజక కుటుంబం పై అగ్ర కుల పెత్తందారులు దాడి చేసి పసికందు మరణానికి కారకులైన ఘటన పాఠకులకు విదితమే.అట్టి వారిపై విచారణ చేసి శిక్షించాలని సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలోని అడసర్లపాడు గ్రామంలో రజక సేవాసంఘం ఖమ్మంజిల్లా నేత తాళ్లూరి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెత్తందారులు లాస్ట్ కాడికి అడ్డుకట్ట వేయాలని లేకుంటే బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.



## పి వి యన్ కాలనీ మౌలిక సదుపాయల కల్పించండి

- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు





**సత్తుపల్లి ఫిబ్రవరి23(ప్రజా జ్యోతి):** సింగరేణి పివిఎన్ మౌలిక వసతులపై సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు పీవీ నరసింహారావు కాలనీ సమస్యల పై ,జె.వి.ఆర్ ఓసీ ప్లేడే పెంపు కొరకు జేవిఆర్ సిహెచ్ పి నుండి వచ్చే మ్యాన్ పవర్ ను ఇక్కడనే సర్దుబాటు చేయుటకు, డి యల్ ఆర్ మస్టర్స్ గురించి అలాగే స్థానిక సమస్యలపై ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ తో సత్తుపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు జిఎం చింతా శ్రీనివాసరావు తో చర్చించినారు. ఈ సందర్భంగా సింగరేణి కాలనీలో మౌలిక వసతులు లేక ఉద్యోగులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఎన్నో సార్లు దొంగతనాలు జరిగాయని, ఉద్యోగులకు కుటుంబాలకు స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్,చుట్టూ ప్రహరి ఎత్తుగా నిర్మించి లైటింగ్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, నైట్ పెట్రోలింగ్ కచ్చితంగా అమలు చేయాలని ఆయనతో చర్చించారు. సమస్యలన్నిటిపై జిఎం సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలకు పరిష్కారం చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెంట్రల్ సెక్రెటరీ రామారావు,డీలర్ ఇన్చార్జ్ మురళి కృష్ణ,కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ,సీతారామరాజు, తిరుమలరావు,షాట్రాక్ బాబు, రాజేందర్, శ్రీధర్, సతీష్, శ్రీకాంత్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.ముందుగా పతాకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులు పోలీస్ కమిషనర్ కార్యాలయం ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఖమ్మం కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు రాష్ట్రాస్థాయిలో క్రీడల్లో అద్భుత ప్రదర్శనతో 15 బంగారు పతకాలు, 8 రజిత పతకాలు, 16 కాంస్య పతకం మొత్తం 39 పతకాలను కైవసం చేసుకోవడం అభినందనీయమని పోలీస్ కమిషనర్ అన్నారు. ఇదేస్పూర్తితో భవిష్యత్‌లో జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.పతకాలను సాధించేందుకుగా ముమ్మరంగా సాధన చేయాలని, క్రీడల్లో రాణించే వారికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి,అడిషనల్ డీసీపీ విజయబాబు,ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండలంలోని కాచవరంలో కోడిపందెం స్థావరం పై పోలీస్ లు మెరుపు దాడి చేసి పందెం రాయుళ్లను అరెస్ట్ చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకా రం గ్రామ శివారులోని మామిడి తోటలో కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి తొమ్మిది మంది వ్యక్తులు, ముప్పై బైక్ లు, ఏడు వేల ఐదు వందల అరవై రూపాయల నగదును స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో ముగిసిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. 5 రోజులపాటు జరిగిన ఈ యొక్క పోటీల్లో రాష్ట్రములో 33 జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు,మేనేజర్ లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది ఈ యొక్క క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ యొక్క పోటీలు అట్ట హాసంగా ముగిసాయి. ఈ యొక్క పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్ లు,మేనేజర్లు పాల్గొన్నారు. ఈ యొక్క పోటీలకు క్రీడాకారులకు వసతి కల్పించినటువంటి బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి కి , ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్ గారికి అలాగే టిఎన్జీవో ఫంక్షన్ హాల్ వారికీ, BPED కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి,రంగారెడ్డి రెండో బహుమతి,మూడో బహుమతి కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవ బహుమతి సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి ఖమ్మం,మూడో బహుమతి నిజామాబాద్, నాలుగవ బహుమతి నల్గొండ విజేతలుగా నిలిచాయి. డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి,సంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి నల్గొండ, నాలుగో బహుమతి రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి వరంగల్, మూడో బహుమతి ఖమ్మం, నాలుగో బహుమతి కొమరం భీమ్ ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి.బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు వేజళ్ల సురేష్, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై రామారావు,క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్ ఓ సిబ్బంది, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి కోచ్లు మేనేజర్లు,గ్రౌండ్ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## పేద వాడి సొంతింటి కల ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి ప్రజా జ్యోతి :** కామేపల్లి మండల వ్యాప్తంగా సోమవారం ఇందిరమ్మ రాజ్యపు ఆనందం ఎల్లివేరిసింది పేద వాడి సొంతింటి కల నెరవేరుస్తూ జోగుగూడెం టేకుల తండా పాత లింగాల పొన్నెకల్ మరియు రాయి గూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం అటహాసంగా జరిగింది . గృహప్రవేశాల మహోత్సవానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనక య్య మరియు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు గ్రామ గ్రామాన వీరికి మహిళలు మంగళహారతుల తో కాంగ్రెస్ శ్రేణులు బాణ సంచ మోతలతో ఘన స్వాగ తం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు ఇటుకలు సిమెంట్ తో కట్టినది కావు అది పేదల ఆత్మగౌరవ ప్రతీకలు అని వారు కొనియాడారు.లబ్ధిదారులతో కలిసి సామూహికంగా పాలు పొంగించి కొత్త ఇళ్ల లో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల మల్లీ బాబు యాదవ్ ధనియా కుల హనుమంతరావు మద్దినేని రమేష్ బాబు కామేపల్లి ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్ రెడ్డి హౌసింగ్ ఏఈ కామేపల్లి ఎంపీడీవో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఐదు గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు పలువురు నాయకులు అధికారులు పా ల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి

- మధిర టౌన్ ఎస్సై నవిత



**మధిర ప్రజా జ్యోతి :** ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని మధిర ఎస్సై నవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని వైరా ఏసీపీ సారంగపాణి పర్యవేక్షణలో సోమవారం మధిర పట్టణంలోని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహనకు అరైవ్ అలైవ్ క్యాంపెయిన్

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- సీఐ ఉస్మాన్ షరీఫ్

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే "అరైవ్ అలైవ్–2026" ముఖ్య లక్ష్యమని రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద వాహనదారులకు రహదారి భద్రతపై రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను పరికరంలోకి తీసుకొని హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని అన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక్క రోజు కార్యక్రమంతో ముగియకూడదని, ఇది నిత్యజీవితంలో భాగంగా మారాల్సిన అవసరం ఉందని పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ప్రయాణిస్తే ప్రమాదాలు తగ్గుతాయని, అందరికీ సురక్షితమైన రోడ్డు మార్గం సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.



## సిపిఐ స్థూపానికి ముసుగు వేశారు తీయటం మరిచారు




**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఈనెల మొదటి వారంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. కోడ్ సందర్భంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు, పార్టీ గుర్తులున్న స్థూపాలకు మున్సిపల్ అధికారులు ఎన్నికల నిబంధనల ప్రకారం ముసుగులు వేశారు. అయితే ఎన్నికలు ముగిసిన తరువాత వాటిని తొలగించాల్సి ఉంది. నూతన పాలకవర్గం కొలువుదీరి, ఎన్నికల కోడ్ గడువు ముగిసిన తర్వాత రాజకీయ నాయకులకు వేసిన ముసుగులు తొలగించారు. మధిర రోడ్ లో ఉన్న సిపిఐ స్థూపానికి వేసిన ముసుగుని మాత్రం తొల గించ క పోవ డ ం వైరాలో చర్చనీయమైంది. ఎన్నికలు పూర్తయి 10 రోజులు దాటినప్పటికీ, ఇప్పటికీ మూసు గు అంతే ఉంచారు. ఎన్నికల కోడ్ సందర్భంగా జాతీయ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పాత గోనె సంచులు చుట్టడంతో ప్రజా జ్యోతి వెలుగులోకి తెచ్చింది. దాంతో తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు తమ నాయకుడు ఎన్టీ రామారావుకి జరిగిన అవమానానికి నిరసనగా ధర్నా చేశారు. అప్పుడు వైరా ఎస్సై పుష్పాల రామారావు సమస్యను శాంతింప చేశారు. వెంటనే కమిషనర్ గురులింగం గోనెసంచులను తొలగించి వైట్ క్లాత్ తోని ముసుగులు వేయడం జరిగింది. వివాదం జరిగి రెండు వారాలు కూడా గడవలేదు, మళ్లీ మరో వివాదానికి మున్సిపల్ అధికారులు తెరలేపారు.

## గుడి నిర్మాణానికి 7వేల రూపాయల వితరణ : ఎస్సై బి.గోపి



**కారేపల్లి,ఫిబ్రవరి23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీ తులిస్య తండ గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి పహరి నిర్మాణం కొరకు గ్రామస్తులు సోమవారం సింగరేణి ఎస్ఐ బైరి గోపిని సహాయం అడగగా తక్షణమే 7,000 రూపాయలు గ్రామస్తులకు సహాయంగా అందించినారు. అడగగానే గుడికి సహాయం చేసినా ఎస్సైకి సర్పంచ్ దండు ప్రవీణ్, గ్రామస్తులు భూక్యా రాములు, గుగులోత్ లచ్చిరాం, భూక్యా కాసనా, వంకుడోత్ హర్జ్య, పాలతీయ లక్ష్మణ, శివ, రాము, శ్రీను, చందర్, రాంజీ, బి.రాములు, వి . వినయ్, బన్నీ, లక్క, వెంకన్న, గుడి నిర్మాణ ధాత ఎస్ ఎన్ నాయక్ తదితరులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.